# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

epaper.manachourasta.com

సంపుటి : 01 | సంచిక : 19 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | సోమవారం, 15 డిసెంబర్ 2025 | పేజీలు : 04





ఎర్రబెల్లి ఇంటింటి ప్రచారం | 3

## కనుల పడువంలా..
# మల్లన్న కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొండా సురేఖ
- మల్లన్న నామస్మరణతో మార్మోగిన కొమరవెల్లి

2 లో





## రెండో విడత పోలింగ్
# ప్రశాంతం

- 88.52 శాతం ఓటింగ్
- పోలింగ్‌ను పరిశీలించిన అబ్జర్వర్, కలెక్టర్

2








# వైభవంగా మల్లన్న కళ్యాణం

- **పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొండా సురేఖ**
- **మల్లన్న నామస్మరణతో మార్మోగిన కొమరవెల్లి**



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కోరిన కోర్కెలు తీర్చే కొమురవెల్లి మల్లన్న కళ్యాణం ఆదివారం గొల్ల కేతమ్మ, బలిజ మేడలమ్మలతో అంగరంగ వైభవంగా జరిగింది. మల్లన్న కళ్యాణానికి వచ్చిన భక్తులు కోర్కెలు తీర్చే కొమురవెల్లి మల్లన్న.. కోరమీసాల మల్లన్న.. అంటూ మల్లన్న నామస్మరణ చేస్తూ భక్తి భావాన్ని చాటారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో ఢమరుక నాదాల మధ్య మల్లన్న కళ్యాణం చూడముచ్చటగా జరిగింది. ప్రతి సంవత్సరం మార్గశిర మాసం చివరి ఆదివారం రోజున స్వామి వారి కళ్యాణం జరగడం ఆనవాయితీగా వస్తుస్తోంది. ప్రభుత్వం తరపున తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణ మహోత్సవంలో వధువుల తరపున మహాదేవుని వంశస్థులు మహదేవుని మాలతి–వినయ్ కుమార్ కన్యాదానం చేయగా వరుడి తరపున పడిగన్నగారి వంశస్థులు పడిగన్నగారి బాలమణి– మల్లేశం కన్యాదానం స్వీకరించారు. పీఠాధిపతి శ్రీ మహా మండలేశ్వర్ డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి స్వామిజీ పర్యవేక్షణలో వీరశైవ ఆగమ శాస్త్ర ప్రకారం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఆదివారం తెల్లవారుజామున ఆలయంలో దిష్టికుంభం, బలిహరణ కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసీపీ సదానందం, చేర్యాల సీఐ శ్రీను, కొమరవెల్లి ఎస్సైతో పాటు సీఐలు, ఎస్సైలు 350 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, డిప్యూటీ కమిషనర్ రామకృష్ణారావు, ఆలయ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి తో పాటు జనగామ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# రెండో విడత పోలింగ్ ప్రశాంతం

- **88.52 శాతం ఓటింగ్**
- **పోలింగ్‌ను పరిశీలించిన అబ్జర్వర్, కలెక్టర్**

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన పోలింగ్ లో 88.52శాతం ఓటింగ్ నమోదైనట్టు తెలిపారు. ముందుగా కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం పెంబర్తి, శామీర్ పేట్, తమ్మడపల్లి లో పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి అక్కడ జరుగుతున్న పోలింగ్ నిర్వహణను నిశితం గా పరిశీలించారు. పోలీస్ బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను, పోలింగ్ అధికారుల పని తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.



# కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## సిద్దిపేట కలెక్టర్ హైమావతి



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట కలెక్టర్ హైమవతి తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో 3వ విడత ఎన్నికల పోలింగ్ 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. 3వ విడత ఎన్నికలు జరగనున్న హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళ్మిట్ట, కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లోని గ్రామాల్లో ఈ నెల 15వ తేదీన సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారానికి అనుమతి ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ఆ తర్వాత ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్నికల నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎన్నికల నిబంధనల మేరకు 3వ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న జిల్లాలోని 9 మండలాల గ్రామాల పరిధిలో గల మద్యం దుకాణాలను కూడా 15వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 17వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్య వరకు మూసివేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.





# గ్రామాల్లో ఓటేసిన లీడర్లు

**జనగామ, మన చౌరాస్తా :** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జనగామ మండలం ఎల్లంలలో మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదివారం ఆయన సతీసమేతంగా వచ్చి ఓటు వేశారు.

### శామీర్పేటలో...

జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, దివ్య రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తమ ఓటు హక్కును వినియోగించున్నారు. వారి వెంట కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి తాంద్ర శ్యామల ప్రవీణ్, నాయకులు గద్ద లక్మణ్, సాదం మధుసూదన్, బనుక సిద్దిరాజ్ యాదవ్, పత్తి నరేందర్, సాదం చిన్న, గద్ద నవీన్, మహేష్, రాజు, ప్రకాశ్, భాను ఉన్నారు.

మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక
సోమవారం, 15 డిసెంబర్ 2025
Mana Chourasta


# బచ్చన్నపేటలో బీఆర్ఎస్ హవా..!

**బచ్చన్నపేట , మన చౌరాస్తా** : జనగామ జిల్లా బచ్చన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల ఫలితాలతో మండలంలో రాజకీయ సమీకరణాలు మారనున్నట్లు స్థానికంగా చర్చ సాగుతోంది. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. పూర్తి గ్రామాల వారీగా, పార్టీల వారీగా గెలుపొందిన అభ్యర్థుల జాబితా ఇలా ఉంది.


| | | |
|---|---|---|
| 1.అలింపూర్ | పాకాల నాగలక్ష్మి | (బీఆర్ఎస్ ) |
| 2.బచ్చన్నపేట | అల్వాల నర్సింగరావు | (కాంగ్రెస్) |
| 3.బసిరెడ్డిపల్లి | నల్ల మల్లయ్య | ( కాంగ్రెస్ ) |
| 4.బోనకొల్లూరు | చిక్కుడు కల్పన కృష్ణ | ( కాంగ్రెస్ ) |
| 5.బండనాగారం | ఇజ్జగిరి రాములు | ( కాంగ్రెస్ ) |
| 6. చిన్నరామచర్ల | మహమ్మద్ అజాం | ( బీఆర్ ఎస్) |
| 7.దబ్బగుంటపల్లి | కొంతం చంద్రకళ స్వామి | (బీఆర్ఎస్) |
| 8.ఇటుకాలపల్లి | జెర్రిపోతుల రాజు | ( కాంగ్రెస్ ) |
| 9.గోపాల్ నగర్ | పెరబోయిన కళ్యాణి | (బీఆర్ఎస్) |
| 10.గంగాపూర్ | జిల్లెల్ల భాస్కర్ రెడ్డి | (బీఆర్ఎస్) |
| 11.కొడవటూర్ | నీల కవిత మురళి | (బీఆర్ఎస్) |
| 12.కేశిరెడ్డిపల్లి | ఆరె రవికుమార్ | (బీఆర్ఎస్) |
| 13.కట్కూరు | బాల్ల రవీంద్రనాథ్ | (కాంగ్రెస్ ) |
| 14. కొన్నే | కోడూరు స్వర్ణలత | (బీఆర్ఎస్) |
| 15.లక్ష్మాపూర్ | నూకల కల్పన రాజిరెడ్డి | (బీఆర్ఎస్) |
| 16.లింగంపల్లి | మద్దికుంట రాధ కృష్ణారెడ్డి | (బీఆర్ఎస్ ) |
| 17.మనసన్ పల్లి | గీస సందీప్ | ( స్వతంత్ర ) |
| 18.నాగిరెడ్డిపల్లి | బంగారు రవి | (బీఆర్ఎస్) |
| 19.నక్కవానిగూడెం | పోతుల వెంకటేష్ | (బీఆర్ఎస్ ) |
| 20.నారాయణపురం | పరిదే స్వప్న శ్రీనివాస్ | ( కాంగ్రెస్ ) |
| 21.పొచ్చన్నపేట | ఏండి ఫెరోజ్ | ( బీఆర్ఎస్) |
| 22. పడమటి కేశ్వపూర్ | ఎర్రల విజయ, సోములు | ( బీఆర్ఎస్ ) |
| 23.రామచంద్రాపురం | బి.నవీన్ కుమార్ | ( స్వతంత్ర ) |
| 24.సాల్వాపూర్ | శ్రీధర్ గౌడ్ | (బీఆర్ఎస్) |
| 25.తమ్మడపల్లి | బేజాడి సిద్దులు | (స్వతంత్ర) |
| 26.బీఎస్ఆర్ నగర్ | గొడుగు రేణుక కమలాకర్ | ( కాంగ్రెస్) |











## రేణుక కమలకర్‌కు అత్యధిక మెజార్టీ

**బచ్చన్నపేట, మన చౌరాస్తా** : ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికల ఉత్కంఠకు ఆదివారం తెర ముగిసింది. బచ్చన్నపేట మండలం వీఎస్ఆర్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గొడుగు రేణుక కమలకర్ 111 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించగా తన ప్యానల్ లోని వార్డ్ సభ్యులు 5 మంది గెలవడంతో వార్ వన్ సైడ్ గా కనబడింది. గ్రామంలో 6 వార్డులు ఉండగా రెండో వార్డు టీఆర్ఎస్ విజయం సాధించగా మిగతా ఐదు వార్డులు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు.

### కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించిన

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**కొమురవెల్లి, మన చౌరాస్తా** : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమరవెల్లి మల్లన్న ఆలయ సమీపంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రైల్వే స్టేషన్ ను మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఎం.రఘునందన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఫిబ్రవరిలో శంకుస్థాపన చేసి కేవలం 18 నెలల్లోనే రైల్వే స్టేషన్‌ను పూర్తి చేయడం ప్రధాని నరేంద్ర మోదీ పనితీరుకు నిదర్శనమని అన్నారు. ఈ రైల్వే స్టేషన్‌ను పూర్తి చేసినందుకు ప్రధాని, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే నెలలో కొమురవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో రైల్వే మంత్రితో మాట్లాడి వీలైనంత తొందరగా రైల్వే స్టేషన్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని రఘునందన్ రావు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు దండ్యాల లక్ష్మారెడ్డి, బీజేపీ కొమురవెల్లి మండల



పార్టీ అధ్యక్షురాలు బూర్గోజు స్వరూప, మండల ప్రధాన కార్యదర్శులు ఎక్కల దేవి శ్రీనివాస్, పుట్ట కనకయ్య, సీనియర్ నాయకులు దండ్యాల బిక్షపతి రెడ్డి, గుర్రాల రాములు, ఘనబోయిన శ్రీనివాస్ గౌడ్, సానాదీ కరుణాకర్, పబ్బోజు రాజుచారి, బూర్గోజు నాగరాజు, యువమోర్చా మండల అధ్యక్షుడు నరేడ్ల నరేందర్ రెడ్డి, కొమురవెల్లి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బుడిగే బాలమణి, అయినాపూర్ అధ్యక్షుడు దండు బాలచందర్, పాశం భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రబెల్లి ఇంటింటి ప్రచారం

**దేవరుప్పుల, మన చౌరాస్తా** : బీఆర్ఎస్, బీఆర్ఎస్ పార్టీలు బలపర్చిన పానుగంటి గిరిని ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పెద్దమదూర్ ఆదివారం బీఆర్ఎస్ జిల్లా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలో వాడవాడలో తిరుగుతూ గిరిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలన సాగుతోందన్నారు. రెండేళ్లలో పెద్దమదూర్ గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో తట్టెడు మట్టి పోసిందే లేదన్నారు. అదే బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపి దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిపినట్టు గుర్తు చేశారు. రైతు భరోసా, రైతు బీమా, యూరియా వంటివి ఏర్పాటులో కాంగ్రెస్ విఫలం అయ్యిందన్నారు. పెద్దమదూర్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ, నాయకులు పాల్గొన్నారు.

## గెలుపు సంబురం..





జనగామ మండలం యశ్వంతాపురం సర్పంచ్ గా బోళ్ల సంపత్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఫలితాల అనంతరం గ్రామంలో సంబురాలు జరుపుకున్నారు.

మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక
సోమవారం, 15 డిసెంబర్ 2025
Mana Chourasta


## రాజు వెడ్స్ రాంబాయి..

# ఓటీటీలోకి..

తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. కొత్త డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ ప్రేమ కథా చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్విని రావు హీరో, హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరికీ ఇదే మొదటి సినిమా కావడం గమనార్హం. అయినా తమ అద్భుత నటనతో ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టించారు. ఇక సిద్దు జొన్నలగడ్డ సోదరుడు చైతన్య జొన్నలగడ్డ విలన్ పాత్రలో బాగా భయపెట్టాడు. ఈ సినిమాలో అతని నటనే హైలెట్ అని చెప్పుకోవచ్చు. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ రూరల్ లవ్ స్టోరీ రూ.17 కోట్ల కు పైగా కలెక్షన్లు రాబట్టింది. థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే వీరి నిరీక్షణకు తెరపడనుంది. రాజు వెడ్స్ రాంబాయి సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో రాజు వెడ్స్ రాంబాయి ఓటీటీ స్ట్రీమింగ్ పోస్టులు దర్శనమిస్తున్నాయి. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన వెలువడవచ్చు. డా. నాగేశ్వర్ పూజారి సమర్పణలో ఈటీవీ విన్ ఒరిజినల్స్, దోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్ టేల్స్ బ్యానర్లపై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు. వంశీ నందిపాటి, బన్నీ వాస్ఈ మూవీని డిస్ట్రిబ్యూట్ చేశారు. శివాజీ రాజా, అనిత చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సురేష్ బొబ్బిలి సంగీతం అందించారు.




Printed and Published by UPPALANCHI POORNIMA on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : UPPALANCHI NARENDER. Ph : 8555800812, RNI : TGTEL/25/A4350